ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.26.10.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మన ఆదివాసీ సమాజాల నుండి భగవాన్ బిర్సా ముండా, కొమురం భీమ్ వంటి గొప్ప వ్యక్తుల చరిత్రలు చదవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు.
2. 'వందేమాతరం' 150వ సంవత్సరాన్ని మనం చిరస్మరణీయంగా మార్చుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు మలేషియాలో జరుగుతున్న 22వ ASEAN-భారత్ శిఖరాగ్ర సమావేశానికి వర్చువల్‌గా హాజరవుతారు.
4. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రేపు తుఫానుగా మారే అవకాశం ఉంది. దీని కారణంగా ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

----------------------------

**మన్ కీ బాత్**

మన ఆదివాసీ సమాజాల నుండి భగవాన్ బిర్సా ముండా, కొమురం భీమ్ వంటి గొప్ప వ్యక్తుల చరిత్రలు చదవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీమ్ ధైర్య సాహసాలను నరేంద్రమోదీ ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 127వ సంచిక ఈ రోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రత్యక్ష ప్రసారం అయ్యింది. 40 యేళ్లు మాత్రమే జీవించిన కొమురం భీం

అసంఖ్యాక ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేశారని, నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో కొత్త శక్తిని నింపారని నరేంద్రమోదీ గుర్తు చేశారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి కొమురం భీం**

భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని వచ్చే నెల 15వ తేదీన మనం 'ఆదివాసీ గౌరవ దినోత్సవం' జరుపుకుంటున్నామని ప్రధానమంత్రి అన్నారు.

**సౌండ్ బైట్ - ఎంకెబీ బిర్సాముండా**

సర్దార్ పటేల్ భారతదేశ అధికార వ్యవస్థకు బలమైన పునాది వేశారని, దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన అద్వితీయ కృషి చేశారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. సర్దార్ జయంతి అయిన ఈనెల 31వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే రన్ ఫర్ యూనిటీలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి సర్దార్**

సముద్ర పర్యావరణ వ్యవస్థలో మడ అడవులు కీలక భాగమని.. సునామీ, తుఫాను వంటి విపత్తు సమయాల్లో ఈ మడ అడవులు చాలా సహాయకారిగా ఉంటాయని నిరూపితమైందని ప్రధానమంత్రి చెప్పారు. మడ అడవుల ప్రాముఖ్యతను అర్థం చేసుకున్న గుజరాత్ అటవీ శాఖ ఒక ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించిందని, అహ్మదాబాద్ సమీపంలోని ధోలేరాలో అటవీ శాఖ బృందాలు మడ అడవులను నాటడం ప్రారంభించాయన్నారు. పర్యావరణ వ్యవస్థలో డాల్ఫిన్ల సంఖ్య పెరిగిందని, పీతలు, ఇతర జలచరాలు కూడా పెరిగాయిని చెప్పారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి మడ అడవులు**

ఛత్తీస్ గఢ్ లోని అంబికాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడంపై ఒక ప్రత్యేకమైన చొరవ ప్రారంభించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. అక్కడ ఒక గార్బేజ్ కేఫ్ ను నిర్వహిస్తున్నారని, ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకువచ్చే వారికి కడుపునిండా పూర్తి భోజనం అందిస్తున్నారని ప్రధానమంత్రి ప్రశంసించారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి గార్బేజ్ కేఫ్**

బెంగళూరులో సరస్సులను పునరుద్ధరించడానికి ఇంజనీర్ కపిల్ శర్మ ప్రారంభించిన చొరవను కూడా ప్రధానమంత్రి తన మన్ కీ బాత్ లో ప్రస్తావించారు. కపిల్ బృందం బెంగళూరుతో పాటు.. పరిసర ప్రాంతాలలో 40 బావులు, ఆరు సరస్సులను పునరుద్ధరించిందని నరేంద్రమోదీ వెల్లడించారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి కపిల్ శర్మ**

'వందేమాతరం' 150వ సంవత్సరాన్ని మనం చిరస్మరణీయంగా మార్చుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వచ్చేనెల 7వ తేదీన మనం 'వందేమాతరం' 150వ సంవత్సర వేడుకల్లోకి ప్రవేశించబోతున్నామని, దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతాయని, ప్రజలు తమ సూచనలను #వందేమాతరం150 అనే హ్యాష్ ట్యాగ్ తో తనకు పంపించాలని ప్రధానమంత్రి కోరారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి వందేమాతరం**

దేశం మొత్తం పండుగల ఆనందంలో ఉందని, ఇటీవలే దీపావళిని జరుపుకున్న ప్రజలు.. ఇప్పుడు ఛత్ పూజలో నిమగ్నమయ్యారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఛత్ ఉపవాసం ఉండే మహిళలు అంకితభావంతో, నిష్టతో ఈ పండుగకు సిద్ధమయ్యే విధానం నిజంగా స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అవకాశం లభిస్తే ఛట్ పర్వదిన వేడుకల్లో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**సౌండ్ బైట్ - ఎంకెబీ ఛత్ పూజ**

జిఎస్టి పొదుపు పండుగ విషయంలో ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని.. ఈసారి పండుగల సమయంలో మార్కెట్లలో స్వదేశీ వస్తువుల కొనుగోలులో గణనీయమైన పెరుగుదల కనిపించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి జీఎస్టీ**

**NSD**

-----------------------------

**PM – ASEAN**

ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు మలేషియాలోని కౌలాలంపూర్ లో జరుగుతున్న 22వ ASEAN-భారత్ శిఖరాగ్ర సమావేశానికి వర్చువల్‌గా హాజరవుతారు. ASEAN-భారత్ సంబంధాలలో పురోగతిని ప్రధానమంత్రి, ASEAN నాయకులు సంయుక్తంగా సమీక్షిస్తారని, సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్ఠం చేసే అంశాలపై చర్చిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ దృక్పథంలో ASEANతో సంబంధాన్ని బలోపేతం చేసుకోవడం కీలక అంశమని పేర్కొంది. కాగా, ప్రపంచ నాయకులు అమెరికా అద్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వార్షిక శిఖరాగ్ర సదస్సుకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వాణిజ్యం, భద్రత, ప్రాంతీయ స్థిరత్వంపై చర్చించనున్నారు.

**NSD**

-----------------------

**J&K-ACCESSION DAY**

జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో ఈరోజు విలీన దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. జమ్మూ కాశ్మీర్ చరిత్రలో ఈరోజు ఎంతో ప్రాముఖ్యత కలిగివుంది. 1947 లో ఇదే రోజున అప్పటి ఆ రాష్ట్ర పాలకుడు మహారాజా హరి సింగ్ జమ్మూ కాశ్మీర్ ను భారత్ లో అధికారికంగా విలీనం చేసే ఒప్పందంపై సంతకం చేశారు. మరుసటి రోజు అంటే అక్టోబర్ 27వ తేదిన ఈ ఒప్పందం అమలులోకి వచ్చింది.

**NSD**

----------------------

**VICE PREZ SEYCHELLES**

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ కు బయలుదేరి వెళ్లారు. సీషెల్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ పాట్రిక్ హెర్మినీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప రాష్ట్రపతి హాజరవుతారు. ఈ సందర్భంగా డాక్టర్ హెర్మినీకి భారతదేశం తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఇరు దేశాల మధ్య సన్నిహిత, దీర్ఘకాలిక సంబంధాలను ఉప రాష్ట్రపతి పునరుద్ఘాటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ విజన్ మహాసాగర్ లో సీషెల్స్ ఒక ముఖ్యమైన భాగస్వామిగా ఉంది. సీషెల్స్ తో భారత్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ పర్యటన దోహద పడుతుంది.

**NSD**

**-----------------------**

**CYCLONE**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈరోజు తీవ్ర వాయుగుండంగా, రేపు తుఫానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మోంత తుఫాను మంగళవారం రాత్రి కల్లా ఆంధ్రప్రదేశ్ తీరంలోని కాకినాడ సమీపంలో తీవ్ర తుఫానుగా తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఈ తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

కాగా, తెలంగాణలో పలు ప్రాంతాల్లో ముఖ్యంగా దక్షిణ, తూర్పు జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**NSD**

**--------------------------**

**SHUKLA MP-I 26.10.2025**

**PM - ASEAN**

Prime Minister Narendra Modi will virtually attend the 22nd ASEAN -

India Summit today. In a statement, External Affairs Ministry said, Prime Minister Modi and the ASEAN leaders will jointly review the progress in ASEAN-India relations and discuss initiatives for strengthening Comprehensive Strategic Partnership. It said, strengthening relationship with ASEAN is a key pillar of India's Act East Policy and Indo-Pacific vision. External Affairs Minister Dr. S Jaishankar will represent Prime Minister Modi at the 20th East Asia Summit in Kuala Lumpur on 27th October. The East Asia Summit will provide an opportunity to deliberate on the challenges to peace, stability and prosperity in the Indo-Pacific region and also exchange views on regional and international developments.

**CB/SUPARNA/0354**

**SHUKLA MP-I 26.10.2025**

**VICE PREZ SEYCHELLES**

Vice President CP Radhakrishnan will embark on a two-day visit to Seychelles today to attend the swearing-in ceremony of President-elect of Seychelles, Dr. Patrick Herminie. In a statement, External Affairs Ministry said, during the visit, Vice President will convey India’s felicitations to Dr. Herminie and reaffirm close, longstanding, and time-tested ties between the two countries. Seychelles is an important partner under India’s Vision MAHASAGAR. The visit underscores India’s deep commitment to further strengthen and expand its partnership with Seychelles.

**SHUKLA MP-I 26.10.2025**

**CYCLONE**

The depression over Bay of Bengal is likely to intensify into a cyclone tomorrow morning. According to India Meteorological Department (IMD), cyclone Montha is expected to make landfall near Kakinada on the Andhra Pradesh coast on the evening or night on Tuesday as a severe cyclonic storm. The severe cyclone is expected to bring heavy to very heavy rain in Andhra Pradesh, Odisha, and West Bengal. Early forecasts suggest that north Tamil Nadu, including Chennai, may escape major impact.

**IMD/Net/Agencies/0545**